- ముడాపై హైకోర్టులో సిద్దరామయ్యకు షాక్
- నటిపై రేప్ కేసులో కేరళ ఎమ్మెల్యే అరెస్ట్
- రద్దైన సాగు చట్టాలు మళ్లీ చేయాలి: కంగనా
- అదానీ పవర్ కోసం టెండర్ రూల్స్ మార్పు
- కోల్‌కతాలో ట్రామ్ సేవలకు స్వస్తి!

..లోపలి పేజీల్లో



# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA



పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..



బుధవారం WEDNESDAY 25.9.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 111 ‖ వెల (Price) రూ.6.50

అష్టమి

బుధవారం, సూర్యోదయం: 6-05, సూర్యాస్తమయం: 6-09. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: అష్టమి పగలు 12-11 వరకు. నక్షత్రం: ఆరుద్ర రాత్రి 10-24 వరకు. వర్జ్యం: ఉదయం 6-24 నుంచి ఉదయం 8-07 వరకు. రాహుకాలం: పగలు 12-07 నుంచి పగలు 1-37 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-43 నుంచి పగలు 12-31 వరకు. అమృతకాలం: పగలు 12-11 నుంచి పగలు 1-49 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD


www.ntnews.com /ntdailyonline




**అలైన్‌మెంట్ మారిస్తే ఒప్పుకోం** | ట్రిపుల్ ఆర్ సౌత్ అలైన్‌మెంట్ మార్పుపై రైతులు రోడ్డెక్కారు. ప్రభుత్వ నిర్ణయంతో 200 ఎకరాల పట్టా భూములు కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తంచేస్తూ మంగళవారం వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట రైతులు కలెక్టరేట్‌కు తరలివచ్చారు. అలైన్‌మెంట్ మార్పును ఉపసంహరించుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# అసైన్డ్ భూంఫట్!

## నిబంధనలకు పాతరేసి అసైన్డ్, సీలింగ్ భూములకు ఎసరు




ప్రత్యేక కథనం - 7

ఈ భూమాయకు సంబంధించిన వివరాలు మీ దగ్గర ఉంటే మాకు వాట్సాప్ చేయండి 9182777111

- సూట్‌కేస్ కంపెనీల పేరిట నాల్గో నగరంలో భూముల చెర
- ఫ్యూచర్ సిటీ, ట్రిపుల్‌ఆర్ గ్రామాల్లో బెంజ్ కార్ల చక్కర్లు
- 99 ఏండ్ల లీజుపై చేతులు మారుతున్న వందల ఎకరాలు
- బెదిరించి, భయపెట్టి, ఎంతోకొంత ముట్టజెప్పి ఒప్పందాలు
- తిలాపాపం తలా పిడికెడు!.. సర్వీస్, రిటైర్డ్ ఆఫీసర్లకూ భాగం
- రికార్డుల్లో పట్టాలుగా మార్చేందుకు కదులుతున్న పావులు

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, సెప్టెంబరు 24 (నమస్తే తెలంగాణ): అవి మారుమూలన రాళ్లు, గుట్టలు, ఏనెలతో నిండిన భూములు.. తొండలు కూడా గుడ్లుపెట్టని నేలలు.. అందుకే దశాబ్దాల కిందట ప్రభుత్వాలు ఆ భూములను భూమిలేని నిరుపేదలకు సాగు చేసుకునేందుకు ఇచ్చాయి. దశాబ్దాలుగా ఆ రైతులు తమ కండల్ని కరిగించి, వాటిని చదును చేసుకుని సాగు చేసుకుంటున్నారు. ఇప్పుడు ఆ భూములకు దశ తిరిగింది. పాలకులు ప్రకటిస్తున్న ఫోర్త్ అలియాస్ ఫ్యూచర్ సిటీలు ఆ భూముల పక్కనే వెలుస్తున్నాయి. సర్కారు పెద్దలు గీస్తున్న ట్రిపుల్‌ఆర్ రింగులు.. గ్రీన్ ఫీల్డ్ రోడ్లు వాటి సమీపంలో › 3వ పేజీలో

# ట్రిపుల్ ఆర్ బాధితుల పక్షాన పోరాడుతం



మంగళవారం హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందజేస్తున్న ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగం బాధితులు

- ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను సర్కార్ అమలు చేయాలి
- భువనగిరిలో ఇచ్చిన హామీని ప్రియాంక నిలబెట్టుకోవాలి
- భూ బాధితులకు మెరుగైన నష్ట పరిహారం అందించాలి
- ఉత్తరం వైపూ 40 కి.మీ. జంక్షన్.. హరీశ్ డిమాండ్
- మాజీ మంత్రిని కలిసి గోడువెళ్లబోసుకున్న బాధితులు

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తేతెలంగాణ): 'ట్రిపుల్ ఆర్ బాధితులు, రైతులు అధైర్య పడొద్దు.. బీఆర్‌ఎస్ అండగా ఉంటది..ప్రభుత్వం దిగిరాకుంటే పార్టీ తరపున పోరాడుతం' అంటూ మాజీ మంత్రి హరీశ్‌రావు స్పష్టంచేశారు. ట్రిపుల్ ఆర్ బాధితులు, రైతులు హరీశ్‌రావును మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. ఎన్నికల ముందు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రులెవరూ పట్టించుకోవడంలేదని వాపోయారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ ఉత్తరం దిక్కు ట్రిపుల్ ఆర్ బాధితులకు న్యాయం చేస్తామని అసెంబ్లీ ఎన్నికల › 3వ పేజీలో



# ఓట్లేయలేదనే కూల్చివేతలు

## నిరుపేదలపై కాంగ్రెస్ సర్కారు ప్రతాపం

- తిరుపతిరెడ్డికి ఇచ్చినట్టు గరీబోళ్లకు టైమ్ ఇయ్యలే
- దమ్ముంటే మీ నేతల ఫామ్‌హౌస్‌లను కూల్చండి
- అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోండి
- పేదలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా నిలబడుతుంది
- రేవంత్‌రెడ్డి కుటుంబం రాష్ట్రాన్ని పంచుకున్నది
- బీఆర్‌ఎస్ కన్‌స్ట్రక్షన్ చేస్తే రేవంత్‌రెడ్డిది డిస్ట్రక్షన్
- మాదాపూర్‌లో తిరుపతిరెడ్డి కమీషన్ల దుకాణం
- శేరిలింగంపల్లి బీఆర్‌ఎస్ సమావేశంలో కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ): హైడ్రా పేరుతో పేదల బతుకులను రోడ్డున పడేస్తున్నారని, పేదోళ్ల గూడు కూల్చుతున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. గరీబోళ్లకు ఒక న్యాయం, సీఎం అన్న తిరుపతిరెడ్డికి మరో న్యాయమా? అని ప్రశ్నించారు. పేదల ఇండ్లను కూల్చేస్తామంటే బీఆర్‌ఎస్ ఊరుకోదని హెచ్చరించారు. వారికి అండగా ఉంటామని తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన శేరిలింగంపల్లి పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని పంచుకొని దోచుకుంటున్నదని ఆరోపించారు. మాదాపూర్‌లో తిరుపతిరెడ్డి దుకాణం తెరిచాడని గతంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అన్నారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వలేదనే ఆటో డ్రైవర్లు, బస్తీవాసులు, పేదలపై సీఎం పగబట్టాడని విమర్శించారు. బీఆర్‌ఎస్ వాళ్లు అడుగుతున్నారని తిరుపతిరెడ్డికి ఒక › 2వ పేజీలో



రాజ్యసభ సభ్యత్వానికి

# కృష్ణయ్య రాజీనామా

గ్రామ స్థాయి నుంచి బీసీ ఉద్యమం నిర్మిస్తాం

సమగ్ర కులగణనకు చట్టబద్ధతే లక్ష్యం: కృష్ణయ్య › 5

# డీఎస్సీ 2008 అభ్యర్థులకు తీపికబురు

- 2,367 మందికి కాంట్రాక్ట్ ఉద్యోగాలు
- 27 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్
- ఉమ్మడి జిల్లాలవారీగా పోస్టింగ్‌లు
- విద్యాశాఖ ఉత్తర్వులు జారీ

› 6

# 'మెగా'పై దగా!

- ప్రైవేటు కోసం సర్కారు డెయిరీని బలిపెట్టే చర్యలు
- పొరుగు రాష్ట్రం పెద్దల కోసం తెరవెనుక పావులు
- నిర్వీర్యం దిశగా 8 లక్షల లీటర్ల ప్రాసెసింగ్ యూనిట్
- నిర్వహణ గాలికి.. కనీస సమీక్ష చేయని ప్రభుత్వం
- మెగా డెయిరీలో 9 నెలలుగా నో మెయింటనెన్స్



రాష్ట్రంలో పాడిరంగాన్ని అభివృద్ధి చేసి తద్వారా పాడి రైతులకు మేలు చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం విజయ డెయిరీ ఆధ్వర్యంలో 'మెగా డెయిరీ'ని నిర్మించింది. రూ. 250కోట్ల భారీ పెట్టుబడితో ప్రతిరోజు 8 లక్షల లీటర్ల పాలను ప్రాసెసింగ్ చేసే సామర్థ్యంతో ఈ మెగా డెయిరీని అత్యంత సాంకేతికతతో నిర్మించారు. కానీ ఇప్పుడు ఈ మెగా డెయిరీ లక్ష్యం నీరుగారుతున్నది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని మెగా డెయిరీని క్రమంగా 'ప్రైవేటు'కు ధారాదత్తం చేసేందుకు తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా తెలిసింది. పొరుగు రాష్ట్రం 'పెద్దల' కంపెనీకి కట్టబెట్టేందుకు ప్రభుత్వ పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నట్టుగా సమాచారం. ఇందులో భాగంగానే ఓ ప్రణాళిక ప్రకారం విజయ డెయిరీని నిర్వీర్యం చేసే పనిలో పడినట్టుగా విమర్శలు వినిపిస్తున్నాయి.

హైదరాబాద్, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో పాడి రైతుల నుంచి ఎక్కువ మొత్తంలో పాలను సేకరించాలని నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. పాల సేకరణ పెరిగితే శుద్ధి చేసేందుకు ఇబ్బంది రావొద్దనే ఉద్దేశంతో మెగా డెయిరీ నిర్మాణానికి చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే రంగారెడ్డి జిల్లా రావిర్యాలలో 40 ఎకరాల భారీ విస్తీర్ణంలో రూ.250కోట్ల భారీ పెట్టుబడితో మెగా డెయిరీని నిర్మించింది. నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు(ఎన్‌డీడీబీ) సహకారంతో అత్యంత అధునాతనంగా, సాంకేతికంగా ఈ డెయిరీని నిర్మించారు. ప్రతి రోజు 8 లక్షల లీటర్ల పాలను శుద్ధి చేయడంతోపాటు 5వేల లీటర్ల ఐస్‌క్రీం తయారీ, లక్ష టెట్రా పాల ప్యాకెట్ల తయారీకి ప్రణాళికలు రూపొందించారు. ఈ డెయిరీని నాటి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ 2023 అక్టోబర్ 5న ప్రారంభించారు. కేసీఆర్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా విజయ మెగా డెయిరీని నిర్మిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యం చేస్తుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మెగా డెయిరీ నిర్వహణకు ప్రభుత్వం నుంచి కనీస సహకారం కరువైనట్టుగా సంస్థ అధికారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఏడాది కిందట ప్రారంభించిన మెగా డెయిరీలో ఇప్పటికీ పూర్తిస్థాయిలో పాల శుద్ధి ప్రారంభంకాకపోవడం గమనార్హం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు పూర్తయినా ఇప్పటికీ మెగా డెయిరీ నిర్వహణపై ఆరా తీయకపోవడంపై › 2వ పేజీలో

# 16న కోర్టుకు రేవంత్ రావాల్సిందే

నాంపల్లి ఈడీ కోర్టు ఆదేశాలు

ఓటుకు నోటు కేసు విచారణకు నిందితులు రాకపోవడంపై అసహనం



నాంపల్లి కోర్టులు, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చే నెల 16న జరిగే విచారణకు తప్పక హాజరుకావాలంటూ నాంపల్లి ఈడీ కోర్టు మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. రేవంత్‌రెడ్డి ఏ-1 నిందితుడిగా ఉన్న ఓటుకు నోటు కేసు విచారణ నాంపల్లి ఈడీ కోర్టులో మంగళవారం కొనసాగింది. విచారణకు మత్తయ్య మినహా మిగతా నిందితులు రేవంత్‌రెడ్డి, ఉదయ్ సింహ, వేం కృష్ణకీర్తన్, సండ్ర వెంకట వీరయ్య, సెబాస్టియన్ హాజరు కాలేదు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న కోర్టు.. తీవ్ర అసహనం వ్యక్తంచేసింది. నిందితులు ప్రతి వాయిదాకూ హాజరుకావడం లేదని, ఇదేం పద్ధతి అంటూ జడ్జి అసంతృప్తి వ్యక్తంచేశారు. విచారణకు నిందితులు ఎందుకు హాజరుకావడం లేదని ప్రశ్నించారు. వచ్చే నెల 16కు కేసును వాయిదా వేశారు. ఆ రోజు నిందితులు తప్పనిసరిగా హాజరుకావాలని నిందితుల › 3వ పేజీలో



# రుణమాఫీపై ఎమ్మెల్యే నిలదీత

- మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరికి నిరసన సెగ.. 6 గ్యారెంటీలపై అడ్డగించిన స్థానికులు
- రుణమాఫీ ధోకాపై రైతుల ఆగ్రహం.. జగిత్యాల జిల్లాలో రైతువేదికకు తాళం

అమరచింత, సెప్టెంబర్ 24 : మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి నిరసన సెగ తగిలింది. రుణమాఫీపై రైతులు, ఆరు గ్యారెంటీల అమలుపై మహిళలు, ఇతరులు నిలదీశారు. వనపర్తి జిల్లా అమరచింత మండలం నాగల్‌కద్మూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సబ్సిడీ సిలిండర్ల ధ్రువపత్రాలను మంగళవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందజేస్తున్నామని చెప్పారు. దీంతో గ్రామస్థుడు తన ఇంటికి ఉచిత విద్యుత్తు రావడం లేదని, తనతో బిల్లు కట్టించుకున్నారని చెప్పాడు. అలాగే రుణమాఫీ అమలు కాలేదని పలువురు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కౌలు రైతులకు కూడా › 5వ పేజీలో

# ఇద్దరు రైతుల ఆత్మహత్య

దిగుబడి రాక.. అప్పులు తీర్చలేక మనస్తాపం

జనగామ, రంగారెడ్డి జిల్లాల్లో బలవన్మరణాలు

› 5


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| | | |
|---|---|---|
| 12 Eggs Retail Rate ₹74 | Ex Farm Live Bird kg 125 | Dressed with Skin kg 213 |
| | Retail Live Bird kg 147 | Skin Less kg 243 |

Conditions Apply

Issued in the interest of consumers





త్రాగునీటి కొరకు సురక్షితం

9130076936, 9175671832




# లెబనాన్‌పై బాంబుల వర్షం

- దక్షిణభాగం లక్ష్యంగా విరుచుకుపడిన ఇజ్రాయెల్
- భీకర దాడితో పూర్తిస్థాయి యుద్ధం దిశగా అడుగులు
- ఆశ్రయం కోసం దేశవ్యాప్తంగా బాధితుల అవస్థలు

**550** మంది మృతి › 7

**1558** మందికి గాయాలు

# ఊరూరా లిక్కర్ మాల్స్?



- రాష్ట్రంలో పెరగనున్న మద్యం షాపులు
- ఆదాయం పెంపునకు సర్కార్ యోచన
- 14 వేల మందికి ఒకటి ఉండేలా ప్లాన్?
- ప్రత్యామ్నాయ మార్గాలపై అధ్యయనం
- ఒకటీ రెండు రోజుల్లో ఎక్సైజ్ నివేదిక › 2



తలుపులను ఊడదీస్తున్న బ్యాంకు అధికారి

# దర్వాజలు ఊడబీకి దౌర్జన్యం

అప్పు చెల్లించలేదని రైతు ఇంటి తలుపులు తొలగించిన డీసీసీబీ

స్థానికుల ఆగ్రహంతో వెనుదిరిగిన అధికారులు

› 5

# ధాన్యం దించుకోం!

› 2

- ప్రభుత్వానికి మిల్లర్ల అల్టిమేటం
- అన్ని జిల్లాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు
- సన్న ధాన్యంతో 67% సీఎంఆర్ ఇవ్వలేం
- మిల్లులపై దాడులు, వేధింపులు ఆపాలి
- సమస్యల పరిష్కారానికి మిల్లర్ల డిమాండ్